అంత్యక్రియలు

ఏనుగుల చంద్రమ్మ గారు, అమరలింగ దెవలపర్ & యాదగిరిగుట్ట, మున్నూరుకాపు నిత్య అన్నదాన కాపునత్రం ఫౌండర్ అధ్యక్షులు
Indion Oil Petrol Bunk Dealer, Aleru
తేదీ: 24.11.2024 నాడు స్వర్గస్తులైనారని తెలియజేయుటకు చింతిస్తున్నాము. వారి అంత్యక్రియలు తేదీ:26.11.2024 నాడు కంటం గూడెం గ్రామం, ఆలేరు మండలం నందు జరుపబడును
వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతున్ని ప్రార్థిస్తూ... శోకతప్త హృదయాలతో ..
కీ॥శే॥ ఏనుగుల చంద్రయ్య గారు
ఏనుగుల కుటుంబసభ్యులు

కో | సుందరం హోమ్

నమోదిత కార్యాలయం: నెం. 21, పటుల్లాస్ రోడ్, చెన్నై-600002.
కార్పొరేట్ కార్యాలయం: సుందరం టవర్స్, నెం. 46, వైట్స్ రోడ్, చెన్నై-600 014.
శాఖ కార్యాలయం: ప్లాట్ నెం.101/1, మొదటి అంతస్తు, ఆక్స్‌ఫర్డ్ ప్లాజా, సరోజిని దేవి రోడ్, సికింద్రాబాద్-500003

స్వాధీనతా ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని అనుబంధం-IV మరియు రూల్ 8(1)తో చదువబడే సెక్షన్ 13(4) క్రింద జారీ చేయబడినది

సుందరం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ (SARFAESI) యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్(ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3తో చదువబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ **రుణగ్రహీత: శ్రీ శివ కుమార్ పాండే, సహ-రుణగ్రహీత: శ్రీమతి పూనం పాండే**లకు సెక్షన్ 13(2) క్రింద **01-09-2024** తేదీగల **డిమాండ్ నోటీసు**ను జారీచేసి, సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజుల్లోగా 01.09.2024 నాటికి **లోన్ అకౌంట్ నెంబర్: 60013489** క్రింద చెల్లించాల్సిన మరియు నోటీసులో తెలిపిన బకాయి మొత్తం **రూ.1,91,681/- (ఒక లక్ష తొంభై ఒక్క వేల ఆరు వందల ఎనభై ఒక్క రూపాయలు మాత్రమే)** + అసలు చెల్లింపు తేదీ వరకు భవిష్యత్ వడ్డీ + వ్యయాలు + ఇతర చార్జీలు కలిపి సదరు మొత్తాన్ని తిరిగి చెల్లించాల్సిందిగా కోరుతున్నారు.

రుణగ్రహీత(లు) పైన తెలిపిన ప్రకారం మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలం కావడం చేత, SARFAESI చట్టంలోని రూల్ 8తో చదువబడు సదరు చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద అతనికి సంక్రమించిన అధికారాలను వినియోగించి అధీకృత అధికారి దిగువ వివరించబడిన ఆస్తిని **20-11-2024**న స్వాధీనం చేసుకున్నారని రుణగ్రహీత(లు) మరియు సాధారణ ప్రజలకు ఇందుమూలముగా నోటీసు ఇవ్వడమైనది.

సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు అందుబాటులోగల సమయానికి సంబంధించి చట్టంలోని సెక్షన్ 13లోని సబ్-సెక్షన్ (8)లోని నిబంధనలు గమనించవలసిందిగా రుణగ్రహీతకు తెలియజేయడమైనది. సదరు ఆస్తితో ఏవిధమైన లావాదేవీ నిర్వహించరాదని మరియు సదరు ఆస్తితో నిర్వహించబడు ఏవేని లావాదేవీలు **20-11-2024** నాటికి **రూ. 1,63,137/- (ఒక లక్ష అరవై మూడు వేల ఒక వంద ముప్పై ఏడు రూపాయలు మాత్రమే)** మరియు అసలు చెల్లింపు తేదీ వరకు భవిష్యత్ వడ్డీ, ఖర్చులు మరియు ఇతర చార్జీలు కలిపి సదరు మొత్తం కొరకు **సుందరం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్** చార్జ్‌కు లోబడి వుంటాయని ప్రత్యేకించి రుణగ్రహీత(లు) మరియు సాధారణ ప్రజానీకాన్ని ఇందుమూలంగా హెచ్చరించడమైనది.

ఆస్తి షెడ్యూల్: జీడిమెట్ల గ్రామం, కుత్బుల్లాపూర్ మండలం, GHMC పరిధి, కుత్బుల్లాపూర్ సర్కిల్, రంగారెడ్డి జిల్లా, సబ్ జిల్లా కుత్బుల్లాపూర్, జిల్లా & రిజిస్ట్రేషన్ జిల్లా రంగారెడ్డి (రూఫ్ స్వభావం: ఆర్‌సిసి టైప్ స్ట్రక్చర్: పిల్లర్స్‌తో) వద్ద గల, బ్లాక్ నెం.6 క్రింద కవర్ చేయబడిన, గోదావరి హోమ్ (యూనివర్సల్ క్లబ్) సమీపాన, శ్రీనిలయ ఎన్‌క్లేవ్, సర్వే నెం.187లో ప్లాట్ నెం.10 మరియు 11పై, 1933.33 చ.గజాలు విస్తీర్ణపు మొత్తం భూమిలో 38 చ.గజాలు విస్తీర్ణపు భూమి అవిభాజ్య వాటాతో సహా, (కామన్ ఏరియా మరియు కార్ పార్కింగ్) 1092 చ.అ. బిల్టప్ ఏరియాతో, డ్రువ డ్రీమ్స్‌గా పేరొందిన బిల్డింగ్‌లో నాలుగవ అంతస్తులో నెం.410 కలిగిన సగం పూర్తయిన ఫ్లాట్ యావత్తు, సరిహద్దులు: ప్లాట్ సరిహద్దులు: ఉత్తరం: 40'' వెడల్పు రోడ్, దక్షిణం: సర్వే నెం.189లో రామ చంద్ర రావు భూమి, తూర్పు: ప్లాట్ నెం.12, పడమర: 40'' వెడల్పు రోడ్, నాలుగవ అంతస్తులో ప్లాట్ నెం.410 సరిహద్దులు: ఉత్తరం: ఖాళీ, దక్షిణం: ఖాళీ, తూర్పు: కారిడార్, పడమర: ఖాళీ, ఎస్‌ఆర్ఓ కుత్బుల్లాపూర్ టైటిల్ డీడ్ నెం.1839/2015లో పూర్తిగా మరియు మరింత వివరముగా తెలియజేయబడినది.

సుందరం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ తరపున, అధీకృత అధికారి.

తేది: 20-11-2024

సెంట్రింగ్ బాక్సులు చోరీ చేస్తున్న ముఠా అరెస్ట్

పరారీలో మరో 10 మంది

చేవెళ్ల రూరల్/ చేవెళ్ల టౌన్, నవంబర్ 25 : సెంట్రింగ్ బాక్సులు, జాకీలు, రాడ్స్‌ను దొంగతనం చేస్తున్న అంతర్ రాష్ట్ర ముఠాను చేవెళ్ల పోలీసులు పట్టుకున్నారు. ఈ మేరకు సోమవారం చేవెళ్ల పీఎస్‌లో సీఐ భూపాల్ శ్రీధర్, డిటెక్టివ్ సీఐ రమేశ్ నాయుడు విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి కేసు వివరాలు వెల్లడించారు. ముషీరాబాద్ పరిధి.. గోల్‌కుర్‌లోని గుల్షన్ నగర్‌కు చెందిన మోసిన్ అహ్మద్ స్క్రాప్ (చెత్త)వ్యాపారం చేస్తున్నాడు. ఆర్థిక ఇబ్బందులతో ఎలాగైనా డబ్బు సంపాదించాలనే దురుద్దేశంతో ఉత్తరప్రదేశ్‌కు చెందిన 17 మంది లేబర్లతో ముఠా ఏర్పాటు చేసి వారికి వెహికల్(టాటా ఏస్)ను కూడా సమకూర్చాడు. వీళ్లు ఉదయం పూట నిర్మాణంలో ఉన్న భవనాల వద్ద రెక్కీ నిర్వహించి రాత్రి వేళల్లో సెంట్రింగ్ బాక్సులు, జాకీలు, రాడ్స్ దొంగిలించి మోసిన్ అహ్మద్‌కు అప్పజెప్పేవాళ్లు. ఇందుకు వారికి ఆయన డబ్బులు ఇచ్చే వారు. ఇలా సంగారెడ్డి, మేడ్చల్ రంగారెడ్డి జిల్లాలోనూ దొంగతనం చేశారు. గత ఆరేడు నెలల్లోనే వీరిపై చేవెళ్ల పోలీస్ స్టేషన్‌లో 6 కేసులు, మొయినాబాద్ పీఎస్‌లో 3, శంకర్‌పల్లిలో 1, మోకిల పీఎస్‌లో 1 కేసు నమోదైంది. దీంతో వీరిపై నిఘా పెట్టిన పోలీసులు ఈ నెల 9న చేవెళ్ల మండలం ముడిమ్యాల గేట్ దగ్గర నిర్మాణంలో ఉన్న

వివరాలు వెల్లడిస్తున్న సీఐ భూపాల్ శ్రీధర్, ఎస్సైలు

భవనం యజమానులు రిజ్వాన్, అహ్మద్ కలిసి నిందితులను పట్టుకునేందుకు ప్లాన్ వేశారు. ఇందులో భాగంగానే అదే రోజు రాత్రి అక్కడే రెక్కీ నిర్వహించారు. అనుమానించినట్టుగానే ఏడుగురు నిందితులు మహమ్మద్ రహీమాన్, ఆర్బాజ్, ఆయాజ్, షకీల్, గౌస్ అలీ, కలీముద్దీన్, అన్సార్ అలీ, అక్కడికి రాగా.. పోలీసులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. వీరిని పట్టుకునే క్రమంలో ఇద్దరి పై దాడి చేశారు. వీరిని అదుపులోకి తీసుకొని విచారించగా.. ప్రధాన నిందితుడు మోసిన్ అహ్మద్ పేరు చెప్పడంతో ఆయనను కూడా అరెస్ట్ చేసి 8 మందిని కోర్టులో హాజరు పరిచారు. కోర్డు ఆదేశాల మేరకు మళ్లీ పోలీస్ కస్టడీకి తీసుకొని విచారించగా.. బాక్సులు ఉంచిన స్థలంతో పాటు మిగితా నిందితుల సమాచారం ఇచ్చారు. దీంతో 11 కేసులకు సంబంధించి 4,566 సెంట్రింగ్ బాక్సులు దొంగతనం చేయగా.. ముషీరాబాద్ ఓపెన్ ప్లేస్‌లో ఉంచిన రూ.25 లక్షల విలువైన 3,732 బాక్సులు స్వాధీనం చేసుకున్నామని సీఐ వివరించారు. అనంతరం వీరిని కోర్టులో హాజరు పరిచి రిమాండ్ చేశామని, మరో 10 మంది నిందితులు అల్తాఫ్, ఇమ్రాన్, అఖిల్ బాజ్పేయి, బజాల అలీ, అజీజ్ అలీ, అర్వాజ్, రిజ్వాన్, బాసిమ్ ఖాన్, నన్నే, ఖలీద్ పరారీలో ఉన్నారని, వారిని త్వరలోనే పట్టుకుంటామన్నారు. ఈ కేసుకు సంబంధించిన సంగారెడ్డి, మేడ్చల్ పోలీసులకు ఇప్పటికే సమాచారం ఇచ్చామని, యూపీ పోలీసులకు కూడా సమాచారం ఇస్తామని తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో ఎస్సైలు శ్రీకాంత్ రెడ్డి, సంతోష్ రెడ్డి, పోలీస్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

సికింద్రాబాద్ గణేశ్ ఆలయంలో కార్తికమాసం చివరి సోమవారం సందర్భంగా భక్తులు సత్యనారాయణ స్వామి వ్రతాలు నిర్వహించారు.

మలక్‌పేట ప్రభుత్వ క్వార్టర్స్ పరిశీలన

ట్రాఫిక్ పోలీస్ ట్రైనింగ్ సెంటర్ ఏర్పాటుకు స్థలం అన్వేషణ

సైదాబాద్, నబంబర్ 25: మలక్‌పేట బీ-బ్లాక్‌లోని ప్రభుత్వ ఉద్యోగుల గృహ సముదాయంలోని ఖాళీ క్వార్టర్స్, స్థలాలను సోమవారం రాష్ట్ర డీజీపీ జితేందర్, నగర పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్, సౌత్‌ఈస్ట్ జోన్ డీసీపీ కాంతిలాల్ పాటిల్, హైదరాబాద్ జాయింట్ కలెక్టర్ ముకుందారెడ్డి, ఆర్డీవో రామకృష్ణ పరిశీలించారు. ఈ సందర్భంగా సైదాబాద్ తహసీల్దార్ జయశ్రీ ఖాళీ క్వార్టర్స్ విస్తీర్ణంతో పాటు ఐటీ టవర్‌కు కేటాయించిన స్థలం వంటి అనేక అంశాలను అడిగి తెలుసుకున్నారు. గోషామహల్‌లోని ట్రాఫిక్ పోలీస్ ట్రైనింగ్ సెంటర్ స్థలంలో ఉస్మానియా దవాఖాన నూతన భవన నిర్మాణానికి ప్రభుత్వం కేటాయించి, ఉస్మానియా దవాఖాన భవనాన్ని హెరిటేజ్ బిల్డింగ్‌గా గుర్తించింది. దీంతో గోషామహల్ ట్రాఫిక్ పోలీస్ ట్రైనింగ్ సెంటర్ ఏర్పాటుకు అనువైన ప్రదేశం కోసం అధికారులు అన్వేషణ మొదలు పెట్టారు. అందులో భాగంగా మలక్‌పేట బీ-బ్లాక్‌లోని క్వార్టర్స్‌కు తరలించాలనే ఉద్దేశంతో ఈ ప్రదేశాన్ని పోలీసు అధికారులు, రెవెన్యూ అధికారులు పరిశీలించారు. క్షేత్రస్థాయిలో అధికారులు విచ్చేసి ముంతాజ్ కాలేజ్ ఎదురుగా ఉన్న పరిసరాలను, క్వార్టర్స్, ఖాళీ స్థలాన్ని పరిశీలించి పలు అంశాలపై జిల్లా రెవెన్యూ అధికారులతో చర్చించారు. ట్రాఫిక్ పోలీస్ ట్రైనింగ్ సెంటర్ ఏర్పాటుకు 25 ఎకరాల స్థలం అవసరం కాగా, ఖాళీ స్థలంతోపాటు క్వార్టర్స్ స్వాధీనం చేసుకున్నప్పటికీ.. పది ఎకరాలకు కంటే ఎక్కువగా లేకపోవడంతో స్థల అన్వేషణపై ఆరా తీశారు. మండల పరిధిలో స్థానికంగా ఉన్న ప్రభుత్వ ఖాళీ స్థలాలకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారని సైదాబాద్ తహసీల్దార్ జయశ్రీ తెలిపారు.

మలక్‌పేట బి-బ్లాక్‌లోని క్వార్టర్స్‌ను పరిశీలిస్తున్న డీజీపీ జితేందర్, నగర పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్, జాయింట్ కలెక్టర్ ముకుందారెడ్డి తదితరులు

రాంగోపాల్ వర్మ కోసం ఏపీ పోలీసుల గాలింపు

హైదరాబాద్‌లో హైడ్రామా!

సిటీబ్యూరో, నవంబర్ 25 (నమస్తే తెలంగాణ): సినీ దర్శకుడు రాంగోపాల్ వర్మను అరెస్ట్ చేసేందుకు ఏపీ పోలీసులు హైదరాబాద్‌లో ఆయన కోసం సోమవారం గాలింపు చేపట్టారు. 2024 సార్వత్రిక ఎన్నికల సమయంలో వ్యూహం అనే సినిమాను తీశారు. దీనికి దర్శకుడు రాంగోపాల్ వర్మ మద్దతు పలుకుతూ ఆ సినిమా ప్రమోషన్‌లో భాగంగా తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు, ఆయన కుమారుడు లోకేశ్, జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్‌పై తీవ్ర స్థాయిలో విమర్శలు చేయడమే కాకుండా సోషల్‌మీడియాలో అసభ్యకరమైన పోస్టులు పెట్టారని ఆరోపణలున్నాయి. దీనిపై ఒంగోల్‌లోని మద్దిపాడు పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదు చేశారు. ఈ కేసులో ఆర్జీవీ వీని విచారణకు రావాలంటూ పోలీసులు నోటీసులు జారీ చేశారు. మొదటిసారి ఇచ్చిన నోటీసులకు నేను హాజరు కాలేనని ఆర్జీవీ పోలీసులకు సమాచారం ఇచ్చాడు. నవంబర్ 25న హాజరవుతానంటూ పోలీసులకు చెప్పాడు. అయితే ఈ సారి కూడా విచారణకు హాజరుకావడం లేదని పోలీసులకు సమాచారం పంపించాడు. ఈ నేపథ్యంలోనే సోమవారం మద్దిపాడు పోలీసులు హైదరాబాద్‌లో ఉన్న రాంగోపాల్ వర్మ ఇంటికి చేరుకున్నారు. రాంగోపాల్ వర్మ ఇంటి వద్ద ఏపీ పోలీసులు చాలా సేపు ఎదురు చూశారు.

హైడ్రామా...!

రాంగోపాల్ వర్మ ఇంట్లో, కార్యాలయంలో లేక పోవడంతో అతని సెల్‌ఫోన్ సిగ్నల్స్‌ను ఏపీ పోలీసులు ఆరా తీశారు. శంషాబాద్, షాద్‌నగర్ సమీపంలోని సినీ ప్రముఖుల ఫామ్‌హౌస్ ఏరియాలో సిగ్నల్స్‌ను గుర్తించారు. అక్కడకు వెళ్లినా కూడా ఆర్జీవీ ఆచూకీ లభ్యం కాలేదు. అయితే రహస్య ప్రాంతంలో ఉంటూ తన సెల్‌ఫోన్‌ను తన డ్రైవర్‌కో, తెలిసిన వారికో ఇచ్చి హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో తిప్పిస్తున్నాడని ఏపీ పోలీసులు అనుమానం వ్యక్తం చేశారు. మరో పక్క ఆర్జీవీ ముందస్తు బెయిల్ ప్రయత్నాల్లో ఉన్నట్లు తెలిసింది. దీంతో ఏపీ పోలీసులకు దొరకకుండా ఉండేలా వర్మ తన స్కెచ్‌లో తాను ఉన్నట్లు తెలుస్తోంది. అయితే ఏపీ పోలీసులు వర్మను పట్టుకోవడం కోసం తెలంగాణ పోలీసుల సహాయం కూడా కోరినట్లు సమాచారం.

ఉస్మానియాలో ఫొటో జర్నలిస్ట్‌పై దాడి

దాడికి పాల్పడిన సెక్యూరిటీ గార్డును విధుల నుంచి తొలగింపు

సుల్తాన్‌బజార్, నవంబర్ 25 : సమస్యలపై ఫొటోలు తీసుకునేందుకు వెళ్లిన ఓ ఫొటో జర్నలిస్ట్‌పై సెక్యూరిటీ గార్డు దాడి చేసిన ఘటన ఉస్మానియా దవాఖానలో సోమవారం చోటు చేసుకున్నది. ఉస్మానియా దవాఖానలోని జెఓట్ పేషెంట్ బ్లాక్‌లోని రిజిస్ట్రేషన్ కౌంటర్ వద్ద క్యూలైన్‌లో అధికంగా జెఓట్‌పేషెంట్లు ఉండటంతో ఫొటోలు తీస్తుండగా అక్కడే విధుల్లో ఉన్న ఓ సెక్యూరిటీ గార్డు ఫొటోలు తీయవద్దని వారించింది. అంతే కాకుండా పరిష్మన్ ఉందా అని అడగడంతో పాటు కెమెరాను బలవంతంగా లాక్కుంది. ఈ ఘటనకు సంబంధించిన వీడియో కాస్త సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఈ విషయాన్ని సీరియస్‌గా తీసుకున్న దవాఖాన సూపరింటెండెంట్ డాక్టర్ రాకేశ్ కుమార్ సహాయ్ సదరు మహిళా సెక్యూరిటీ గార్డును విధుల్లో నుంచి తొలగించడంతో పాటు సెక్యూరిటీ సిబ్బందికి తగిన ఆదేశాలు జారీ చేశారు. ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా పటిష్ట చర్యలు తీసుకుంటామని ఆయన స్పష్టం చేశారు.

గ్రేటర్ @ 15డిగ్రీలు

సిటీబ్యూరో, నవంబర్ 25 (నమస్తే తెలంగాణ): రాత్రి ఉష్ణోగ్రతలు 15 డిగ్రీలకు పడిపోవడంతో గ్రేటర్‌లో చలిపులి వణికిస్తోంది. దీనికి తోడు పగటి ఉష్ణోగ్రతలు సైతం సాధారణ స్థాయి కంటే తక్కువకు పడిపోతున్నాయి. సోమవారం ఉదయం నుంచి రాత్రి వరకు నగరంలో గరిష్ఠ ఉష్ణోగ్రతలు 28.4డిగ్రీలు, రాత్రి ఉష్ణోగ్రతలు 15డిగ్రీల సెల్సియస్, గాలిలో తేమ 43శాతంగా నమోదైనట్లు హైదరాబాద్ వాతావరణ కేంద్రం అధికారులు వెల్లడించారు.

సైబర్ బాధితులకు రూ.48 లక్షలు రీఫండ్

వివిధ కేసులలో మోసపోయిన బాధితులకు ఊరట

సిటీబ్యూరో, నవంబర్ 25 (నమస్తే తెలంగాణ): సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోయిన వివిధ కేసుల్లోని బాధితులకు సైబర్‌క్రైమ్ పోలీసులు రూ. 48 లక్షల వరకు పోయిన డబ్బును తిరిగి రప్పించారు. సైబర్‌క్రైమ్స్ డీసీపీ కవిత కథనం ప్రకారం.

- 59 ఏండ్ల ప్రభుత్వ ఉద్యోగి స్టాక్ ట్రేడింగ్‌లో పెట్టుబడి పెడితే భారీ లాభాలొస్తాయంటూ నమ్మించిన సైబర్ నేరగాళ్లు రూ. 37.37 లక్షలు మోసం చేశారు. బాధితుడి ఫిర్యాదుతో ఇన్‌స్పెక్టర్ కె.మధుసూదన్‌రావు బృందంలోని ఎస్సై మహిపాల్‌తో పాటు సందీప్, సంపత్, కరీం, సిబ్బంది దర్యాప్తు జరిపారు. నిందితుల బ్యాంకు ఖాతాలు గుర్తించి ఫ్రీజ్ చేశారు. నిందితుల ఖాతా నుంచి బాధితుడి ఖాతాలోకి రూ. 11,05,900 రప్పించారు.
- 45 ఏండ్ల వ్యాపారికి ఫోన్ చేసి పెట్టుబడి పేరుతో రూ. 21,78,627 సైబర్ నేరగాళ్లు మోసం చేశారు. దీనిపై ఇన్‌స్పెక్టర్ ఎస్. నరేశ్ బృందం కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు. కాగా పోయిన సొత్తు మొత్తాన్ని తిరిగి బాధితుల ఖాతాలోకి వాపస్ తెప్పించారు.
- 51 ఏండ్ల ప్రైవేట్ ఉద్యోగికి ఫెడెక్స్ కొరియర్‌లో డ్రగ్స్ సరఫరా చేస్తున్నారని, తాము పోలీసుల మంటూ బెదిరించి రూ.16 లక్షలు వసూలు చేశారు. దీనిపై ఇన్‌స్పెక్టర్ కె.మధుసూదన్‌రావు నేతృత్వంలోని బృందం దర్యాప్తు జరిపి పోయిన సొమ్ములో రూ.12 లక్షలు తిరిగి బాధితుడి ఖాతాకు రప్పించారు.
- బాధితుడికి సైబర్ నేరగాళ్లు తాము ఎస్‌బీఐ క్రెడిట్ కార్డు సర్వీస్ సెంటర్ అని చెబుతూ ఫోన్ చేసి మీ పేరుపై కొత్త ఎస్‌బీఐ క్రెడిట్ కార్డు రిలీజ్ అయ్యిందని, మీ కార్డు వివరాలు తీసుకొని రూ. 1,71,800 కాజేశారు. దీనిపై బాధితుడు ఫిర్యాదు చేయడంతో పోయిన సొత్తును వెనక్కి రప్పించారు.
- వాట్సాప్‌లో పీఎం కిసాన్ ఏపీకే పేరుతో వచ్చిన లింక్‌ను క్లిక్ చేసిన బాధితుడి ఖాతా నుంచి రూ. 97,998 నేరగాళ్లు కొట్టేశారు. ఆ సొమ్మును వాపస్ తెచ్చారు.
- హెచ్‌డీఎఫ్‌సీ క్రెడిట్ కార్డు లిమిట్‌ను పెంచుతామంటూ ఏపీకే ఫైల్‌ను పంపించి రూ.90,200 సైబర్‌నేరగాళ్లు కాజేశారు. బాధితుడు వెంటనే ఫిర్యాదు చేయడంతో సెల్‌ఫోన్‌లో ఉన్న మాల్‌వేర్‌ను గుర్తించి తొలగించడమే కాకుండా ఎన్‌సీఆర్‌పీ పోర్టల్ ద్వారా సొత్తును వెనక్కి రప్పించారు.

బ్యాంకాక్ నుంచి పాములు తరలిస్తున్న మహిళల అరెస్ట్

శంషాబాద్ రూరల్, నవంబర్ 25: బ్యాంకాక్ నుంచి పాములు తరలిస్తున్న ఇద్దరు మహిళలను శంషాబాద్ ఎయిర్‌పోర్టులో కస్టమ్స్ అధికారులు అరెస్టు చేశారు. ఈ ఘటన సోమవారం తెల్లవారుజామున జరిగింది. కస్టమ్స్ అధికారుల కథనం ప్రకారం.. బ్యాంకాక్ నుంచి శంషాబాద్ ఎయిర్‌పోర్టుకు వచ్చిన ఇద్దరు మహిళా ప్రయాణికులను అనుమానం వచ్చి తనిఖీ చేయగా పాములు తీసుకొస్తున్నారు. పాములను ఇక్కడికి తీసుకువచ్చి అమ్ముతున్నారా? లేక మరేదైనా ఉందా? అనే కోణంలో అధికారులు దర్యాప్తు చేస్తున్నారు. పాములను తిరిగి బ్యాంకాక్‌కు తరలించారు. ఇద్దరు మహిళలను అరెస్టు చేసి కస్టమ్స్ కేంద్ర కార్యాలయానికి తరలించినట్లు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

రోడ్డు ప్రమాదంలో చిన్నారి మృతి

డ్రైవర్ అజాగ్రత్తే కారణం

కన్నీరు మున్నీరుగా విలపిస్తున్న తల్లిదండ్రులు

తిరుమల బాలమ్మ (ఫైల్)

బడంగ్‌పేట, నవంబర్ 25: తల్లి కండ్ల ముందే కన్న కూతురు కన్ను మూసింది. ఆడుకుంటున్న బిడ్డ కానరాని లోకాలకు వెళ్లడంతో ఆ తల్లిదండ్రులు కన్నీరుమున్నీరుగా విలపించారు. రోడ్డు ప్రమాదంలో చిన్నారి మృతి చెందిన ఘటన మీర్‌పేట పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.. వనపురి కాలనీ భూపేశ్ గుప్తా నగర్‌కు చెందిన తిరుమల బాల వెంకమ్మ, చిన్న తిరుపతయ్య దంపతుల కూతురు బాలమ్మ(2) ఇంటి ముందు పిల్లలతో కలిసి ఆడుకుంటున్నది. అదే సమయంలో మారుతి షిప్ట్ (ఏపీ 20ఏఆర్ 6311) డ్రైవర్ కారును అతి వేగంగా నడిపి చిన్నారిని ఢీకొట్టాడు. దీంతో చిన్నారి తలకు తీవ్ర గాయాలు కావడంతో అక్కడికక్కడే మృతి చెందింది. మృతదేహాన్ని ఉస్మానియాకు తరలించారు. కారుతో చిన్నారిని ఢీకొట్టి పారిపోతున్న డ్రైవర్‌ను స్థానికులు చితకబాది పోలీసులకు అప్పగించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ నాగరాజు తెలిపారు.

ఎక్సైజ్ డైరెక్టర్‌ను కలిసిన గెజిటెడ్ ఉద్యోగుల సంఘం

సిటీబ్యూరో, నవంబర్ 25: తెలంగాణ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ డైరెక్టర్ చెవ్వూరు హరికిరణ్‌ను తెలంగాణ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ గెజిటెడ్ అధికారుల సంఘం అధ్యక్షుడు, మెదక్ డిప్యూటీ కమిషనర్ జె.హరికిషన్ నేతృత్వంలో అధికారులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. డైరెక్టర్‌ను కలిసిన వారిలో ఏసీపీలు శ్రీనివాస్ రెడ్డి, చంద్రయ్య, గణేశ్ తదితరులు ఉన్నారు.

బాలిక పేరుతో ఫేక్ ఇన్‌స్టా ఎకౌంట్

సిటీబ్యూరో, నవంబర్ 25 (నమస్తే తెలంగాణ): మైనర్ బాలిక పేరుతో ఫేక్ ఇన్‌స్టాగ్రామ్ అకౌంట్ తెరిచి, అందులో మార్ఫింగ్ ఫొటోలు పెట్టి, అసభ్యకరమైన కామెంట్లు చేసిన యువతిని సీసీఎస్ సైబర్‌క్రైమ్ పోలీసులు అరెస్ట్ చేశారు. ఒకే ప్రాంతంలో ఒకే చోట చదువుకుంటున్న బాధితురాలు, నిందితురాలి మధ్య మనస్పర్థలు, గొడవలు ఉన్నాయి. దీంతో బాలికపై కక్ష తీర్చుకోవాలనే ఉద్దేశంతో సదరు యువతి, బాలిక ఫొటోతో ఇన్‌స్టా ప్రొఫైల్ తయారు చేయడమే కాకుండా, ఆమెనే పోస్టులు పెట్టినట్లు అసభ్యకరమైన మెసేజ్‌లు, సింబల్స్ పెట్టింది. దీనిని గుర్తించిన బాధితురాలు తన పేరుతో గుర్తు తెలియని వ్యక్తులు నకిలీ ఖాతా తెరిచి, అసభ్యకరమైన మెసేజ్‌లు పెడుతున్నట్లు పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఇన్‌స్పెక్టర్ కె.సతీశ్ రెడ్డి బృందం కేసు నమోదు చేసుకొని ఎస్సైలు పి.సురేశ్, పృథ్వీరాజ్ దర్యాప్తు చేశారు. నిందితురాలికి, బాధితురాలికి గతంలో ఉన్న మనస్పర్థలు, గొడవలతో బాలిక పై అసభ్యకరమైన మెసేజ్‌లు పెట్టినట్లు గుర్తించి సోమవారం యువతిని అరెస్ట్ చేశారు.

గుర్తు తెలియని మహిళ మృతదేహం లభ్యం

మలక్‌పేట, నవంబర్ 25: గుర్తు తెలియని మహిళ మృతదేహాన్ని చాదర్‌ఘాట్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఎస్ఐ భరత్‌కుమార్ కథనం ప్రకారం... చాదర్‌ఘాట్‌లోని సవేరా హోటల్ సమీపంలో గుర్తు తెలియని మహిళ మృతదేహం పడి వుండటాన్ని గమనించిన స్థానికులు, పోలీసులకు సమాచారం అందించారు. వెంటనే సిబ్బందితో అక్కడికి చేరుకున్న ఎస్ఐ భరత్‌కుమార్ మృతదేహాన్ని పరిశీలించారు. యాచకురాలిగా భావిస్తున్న మహిళ వయస్సు సుమారు 35 సంవత్సరాలు ఉంటుందని, అనారోగ్యంతో మృతిచెంది ఉంటుందని పోలీసులు భావిస్తున్నారు. స్థానికుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని మృతదేహాన్ని ఉస్మానియా మార్చురీకి తరలించారు.

నేడో, రేపో ఆర్టీవో అధికారుల పదోన్నతులు

జేటీసీగా మామిండ్ల చంద్రశేఖర్ గౌడ్

సిటీబ్యూరో, నవంబర్ 25 (నమస్తే తెలంగాణ) : రవాణా శాఖలో ఖాళీగా ఉన్న డీటీసీ, జేటీసీ పదోన్నతులకు స్పెషల్ చీఫ్ సెక్రటరీ వికాస్ రాజ్ నేతృత్వంలోని డిపార్ట్‌మెంట్ ప్రమోషన్ కమిటీ (డీపీసీ) ఆమోదం తెలిపింది. అందులో భాగంగా రంగారెడ్డి డీటీసీ మామిండ్ల చంద్రశేఖర్ గౌడ్‌కు జాయింట్ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్ (జేటీసీ)గా పదోన్నతి లభించింది. నాగోల్ ఆర్టీఓ రవీందర్ కుమార్‌కు డిప్యూటీ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్ (డీటీసీ)గా పదోన్నతి లభించింది. ఉప్పల్ ఆర్టీఓ వాణి, మెహిదీపట్నం ఆర్టీఓ కిషన్‌లకు డీటీసీలుగా పదోన్నతి పొందారు. కాగా, నేడే, రేపో ఉత్తర్వులు వెలువడనున్నాయి.

ఈ తరం పిల్లలను కాపాడుకుందాం

తేజ్ గ్యాన్ ఫౌండేషన్ సిల్వర్ జూబ్లీ ఉత్సవాలు

హైదరాబాద్, ఆట ప్రతినిధి, నవంబర్ 25: తేజ్ గ్యాన్ ఫౌండేషన్ సిల్వర్ జూబ్లీ ఉత్సవాలు హైదరాబాద్‌లో ఘనంగా నిర్వహించారు. లక్డీకాపూల్‌లోని కేఎల్ఎన్ ప్రసాద్ ఆడిటోరియంలో సోమవారం జరిగిన సమావేశంలో తెలంగాణ తేజ్ గ్యాన్ ఫౌండేషన్ స్పీకర్లు అల్లూరి మధుమతి మాట్లాడారు. ఈ తరం పిల్లలు సెల్ ఫోన్‌లకు పరిమితమై అనేక అనారోగ్యాల పాలవుతున్నారని అన్నారు. వారిని కాపాడేందుకే తేజ్ గ్యాన్ ఫ